# పకడ్బందీ ఏర్పాట్లు

**సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌరగిరి జల వికాస పథకాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రారంభించేందుకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రానున్నందున అందుకు సంబంధించిన పూర్తి స్థాయిలో ఏర్పాట్లుచేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలం మాచారంలో సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్లోని బేగంపేట ఎయిర్పోర్టు నుంచి హెలీక్యాప్టర్ ద్వారా బయల్దేరి 11 గంటలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రాష్ట్రంలోనే ప్రప్రథమంగా గిరిజనుల సంక్షేమానికి చేపట్టిన ఇందిరా సౌరగిరి జలవికాసం పథకాన్ని ప్రారంభించి అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన అనంతరం. ఉదయం 11.35 గంటలకు. మాచారంలో ఉన్న సీత రామాంజనేయ ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమం తర్వాత 11.45 గంటలకు మాచారంలో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. సభ పూర్తయిన అనంతరం మాచారం నుంచి రోడ్డు మార్గాన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి వెళ్తారని అక్కడ ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొండారెడ్డిపల్లిలోని సందర్శిస్తారని... అక్కడ గంట పాటు గడుపుతారని పేర్కొన్నారు. అనంతరం అక్కడ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా సాయంత్రం 3.30 గంటలకు తిరిగి హైదరాబాద్ పయనమవుతారని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలీ ప్యాడ్తో పాటు ఆయన సందర్శించే ప్రదేశాలు, ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు సభాస్థలిని కూడా సిద్ధం చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో తమ విధులు నిర్వర్తిస్తూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బాధితులకు అండగా ఉంటా

**పేదల సొమ్మును కాజేసిన వారిపై కఠిన**

**చర్యలు తప్పవు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



ఎమ్మెల్యేను కలిసిన సాయి ఫైనాన్స్ బాధితులు

**వనపర్తి ప్రతినిధి, మే 18 ప్రభాతవార్త :** రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయిఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో బాధితులు ఎమ్మెల్యేని కలిసి సమస్యను వివరించారు. 32 మందికి సంబంధించి రూ.1కోటి 32లక్షలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మాడ్చుకుని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్స్ పేర నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాళ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, పబ్బతి మల్లేష్, బాలచంద్రయ్య, కాళ్ల సాయమ్మ, కాళ్ళ శివుడు, గోపాల బుడ్డయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.


# వైభవంగా శిఖర కలశ ప్రతిష్ట

**హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



పూజలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

3



# సౌర గిరి..

# జలసిరి

- పోడు భూములకు ఇక మహర్దశ
- రూ.12600కోట్లతో సౌరగిరి జలవికాసం పథకానికి శ్రీకారం
- నేడు అమ్రాబాద్ మండలం మాచారంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- హాజరుకానున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం



**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే17, ప్రభాతవార్త :** అటవీ హక్కులు పొందిన గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. పోడు రైతులకు తీపి కబురు అందించింది. ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలు చేయనుంది. ఈ పథకం కోసం వచ్చే ఐదేళ్లలో రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత సంవత్సరంలో రూ.600 కోట్లను ఖర్చు చేయనుండగా, తదుపరి నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.3వేల కోట్ల చొప్పున ఖర్చు చేయనున్నారు. పథకం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను వినియోగించనున్నారు. ఈ మేరకు ఈ పథకం అమలుకు అనుమతులిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు(జీవో15) జారీ చేసింది. ఈ పథకం కింద పోడు పట్టాలు పొందిన భూముల్లో బోర్లు వేయడం, సోలార్ పంపు సెట్లు అందించడం సహా మౌలిక సౌకర్యాలను కల్పించనున్నారు. వందశాతం రాయితీతో ఈ పథకాన్ని గిరిజనులకు అందించనున్నారు. ఈమేరకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో పథకాన్ని సోమవారం ప్రారంభించనున్నారు.

### ఇదీ పథకం ఉద్దేశం..

ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ద్వారా పోడు భూములను వ్యవసాయానికి యోగ్యంగా మార్చేందుకు సర్కార్ చర్యలు తీసుకుంటున్నది. సేద్యం చేస్తున్న రైతులందరికీ సోలార్ పంపుసెట్ల ద్వారా నీటివసతి రాష్ట్రంలో పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చేందుకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని రూపొందించింది. పోడు భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు రానున్న ఐదు సంవత్సరాల్లో సోలార్ పంపుసెట్ల ద్వారా నీరందించాలనే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందుకు ఒక్కో యూనిట్‌కు రూ.6 లక్షల చొప్పున ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి రూ.12,600 కోట్లు ఖర్చు చేయనుంది. మొదటగా రూ.600 కోట్లు. అనంతరం ఒక్కో సంవత్సరానికి రూ.3,000 కోట్ల చొప్పున ఖర్చు చేయనున్నట్లు అధికారం – మిగతా3లో..





ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కలెక్టర్ బాదావత్ సంతోష్





సీఎం బహిరంగ సభ స్టేజ్, హెలిప్యాడ్‌ను సిద్ధం చేసిన అధికారులు


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


### సీఎం పర్యటన షెడ్యూల్

- ఆదివారం ఉదయం పది గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి బేగంపేట్ ఎయిర్ పోర్ట్‌కు బయలుదేరుతారు.
- 10.20 గం.లకు బేగంపేట్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ ద్వారా అమ్రాబాద్ మండలం మాచారం బయలుదేరుతారు.
- 11 గం.లకు మాచారం చేరుకుంటారు.
- 1.10నుంచి 11.35 గంటల మధ్య ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని ప్రారంభించనున్నారు.
- 11.35నుంచి 11.45 మాచారంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో దర్శనం చేసుకుంటారు.
- 11.45నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.
- మధ్యాహ్నం ఒంటిగంటకు రోడ్డు మార్గాన మాచారం గ్రామం నుంచి వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకోనున్నారు.
- మధ్యాహ్నం 1.45నుంచి రెండు గంటల వరకు కొండారెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించనున్నారు.
- మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు కొండారెడ్డిపల్లిలోనే గడుపుతారు.
- మధ్యాహ్నం మూడు గంటల అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామం నుంచి హెలిక్యాప్టర్ ద్వారా బేగంపేట్ విమానాశ్రయానికి బయలుదేరుతారు.

# గిరిజనుల కల నెరవేరుతోంది..

- ఇందిరా సౌర గిరి జల వికాసంతో సాధ్యం
- నేడు మాచారంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- 2లక్షల రైతులకు ప్రయోజనం
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే18, ప్రభాతవార్త:** శతాబ్దాల కాలం నుండి అడవులను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గిరిజనుల ఆర్థిక అభివృద్ధి తోడ్పాటు కల ఇందిరా సౌర గిరి జల వికాసంతో సహకారం కానుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మే 19న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభిస్తున్నారని, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌లతో కలిసి ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు బహిరంగ సభ, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు, ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాట్లను, హెలిపాడునిర్మాణ పనులను, మీడియా పాయింట్ ఏర్పాట్లు, బారీ కెడింగ్, బందోబస్తు వంటి అంశాలను ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. అడవిని నమ్ముకున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలి ఇచ్చి బోర్లు వేయించి సౌర విద్యుత్ ద్వారా సాగునీటి వసతులు కల్పించి పండ్ల తోటలను పెంచుకునే విధంగా పండ్ల మొక్కలు నాటి లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక ఎకరానికి ఆరు లక్షల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం నిధులనుండే ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా ఆలోచన చేసి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం పెద్ద రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ఎత్తున ఇందిరా సౌర గిరి జల వికాసం పథకానికి నిధులు కేటాయించినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అడవి బిడ్డల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.12600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల ఎకరాల ఎకరాలకు 2లక్షల రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రభుత్వ నిరాదరణకు గురైన గిరిజనులను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి – మిగతా3లో..

## పాకిస్థాన్ ఉగ్రవాదుల్లారా..

# ఖబర్దార్





పాలమూరు తిరంగా ర్యాలీ దృశ్యం

- పాలమూరు తిరంగా ర్యాలీలో ఎంపీ డికె అరుణ
- ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా ర్యాలీ
- భారీగా తరలి వచ్చిన బిజెపి శ్రేణులు, ప్రజలు, మాజీ సైనికులు,పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 18 ప్రభాతవార్త:** పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా ఖబడ్దార్ అంటూ పాలమూరు ప్రజానీకం కన్నెర్ర చేసింది. ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా, క్లాక్ టవర్ వరకు ర్యాలీ కొనసాగింది. వందే మాతరం, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై నినాదాలతో పాలమూరు పట్టణ పురవీధులు మార్మోగాయి. మహబూబ్‌నగర్ తిరంగా ర్యాలీలో జాతీయ గీతాలకు అనుగుణంగా చిన్నారుల చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మువ్వన్నెల జెండాలు, ఆపరేషన్ సింధూర్ ప్లకార్డులు, బ్యానర్లతో పట్టణం కాషాయమైనది. దారి పొడవునా కదలిచ్చిన స్థానిక ప్రజానీకంతో పట్టణం అంతా దేశానికి విరోచితంగా పోరాడిన సైనికులకు సంఘీభావంగా నిలిచింది. అశోక్ టాకీస్ చౌరస్తాలో నహీ ఛోడేంగే నహీ ఛోడేంగే.. పాకిస్తాన్ కో నహీ చోడేంగే, ముర్దాబాద్ ముర్దాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ స్థానికుల నినాదాలు చేశారు. ఆ సన్నివేశం తలుచుకుంటేనే నా రక్తం ఉడుకుతోంది.. పాకిస్థాన్ ఉగ్రవాదుల్లారా – మిగతా3లో..



తిరంగా ర్యాలీలో ఎంపి డి కె అరుణ

# మాజీమంత్రి భూ కబ్జాలు నిజమే...!

**వనపర్తి ప్రతినిధి, మే 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలు నిజమేనని ఆయనపై కేసీఆర్, కేటీఆర్ వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా, మానోపాడు మండలం, చందూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్లపై సర్వే నెంబర్ 57లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడంతో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసులు జారీ చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సేవ్ వనపర్తి చేంజ్ వనపర్తి నినాదంతో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాలతో గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాజీ మంత్రి నిరంజన్



కబ్జాకు గురైన సర్వే నెంబర్లను మీడియాకు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే

రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తిపై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి రూ.2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి రూ.1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు.

**నిరంజన్ రెడ్డిపై కెసిఆర్, కెటిఆర్‌లు వెంటనే చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే**

**భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై ముసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు రూ. 700 కోట్లు బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరిధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడవద్దని ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**దేవరకద్ర, మే 18 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శివకుమార్ రూ.3,15,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, సంధ్యారాణి రూ.1,75000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు,ముచ్చింతల గ్రామానికి చెందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి హనుమంత రెడ్డి, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కాకరపల్లి మాజీ సర్పంచ్ కురుమన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్‌గా జిల్లా జట్టు

**నారాయణపేట టౌన్, మే 18 ప్రభాతవార్త :** ఈనెల 15 నుండి 17 వరకు జనగాం జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట క్రీడా మైదానంలో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ట్రెడిషనల్ బాల బాలికల నెట్ బాల్ పోటీలలో నారాయణపేట జిల్లా బాలుర జట్టు సెమి ఫైనల్ చేరుకుంది. ఖమ్మంతో జరిగిన పోటీలో 14=07 నేకి కరీంనగర్ తో జరిగిన ఫైనల్‌లో 09=04 విజయం సాధించి ఛాంపియన్స్ గా నిలిచింది. అదేవిధంగా 16,17 వ తేదీ జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి నాలుగో పాస్ట్ 5 బాల బాలికల నెట్ బాల్ పోటీలలో సెమీఫైనల్‌లో మహబూబ్‌నగర్‌పై 16=03 తో నెగ్గి ఖమ్మంతో జరిగిన ఫైనల్ లో 17=07తో విజయం సాధించి చాంపియన్స్‌గా నిలిచి బంగారు పతకం సాధించారని జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులుడా. రామ్మోహన్ గౌడ్,అంజద్ అలీ తెలిపారు. ఈ జట్లకు బద్రు, గణేష్, కిషన్ నాయక్. కోచ్‌లుగా వ్యవహరించారు.

## కార్మికుల దేశవ్యాప్త సమ్మె జులై 9కి వాయిదా

**సిఐటియు జిల్లా నాయకులు వెంకట్రాంరెడ్డి, బల్‌రాం**

**నారాయణపేట టౌన్, మే 18 ప్రభాతవార్త :** కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టె నాలుగు కార్మిక కోడ్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు స్వతంత్ర సంఘాలు ఆధ్వర్యంలో మే 20న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్‌రాం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో భారత్, పాకిస్తాన్‌లా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుద్ధమేఘాలు ఆవరించినాయి. దేశం ఎదుర్కొంటున్న యుద్ధవాతావరణం దృష్టిలో ఉంచుకొని జాతీయస్థాయి కార్మిక రైతుసంఘాలు 20న జరిగే జాతీయ సమ్మెు జూలై 9న ఉన్నట్లు ప్రకటించాయి. మే 20న సమ్మె బదులు దేశ వ్యా ప్తంగా అన్ని మండలాల్లో నిరసన ర్యాలీలు చేయాలి. కావున ఉద్యోగ కార్మికులు రైతులు కూలీలు జులై 9న జరిగే జాతీయ సమ్మెను గ్రామీణ బంద్‌ను విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని కోరారు.




మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## నిధుల మంజూరిపై హర్షం

**పెబ్బేరు, మే 18 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో పలు గ్రామాలకు అయ్యావారిపల్లి గ్రామపంచాయతీ భవనం 20లక్షలు, యాపర్ల గ్రామానికి అంగన్‌వాడీ భవనం రూ.12 లక్షలు,శాఖపూర్ (వై) గ్రామానికి అంగన్వాడీ భవనం రూ. 12 లక్షలు,కొత్త సుగూర్ గ్రామానికి అంగన్ వాడి భవనం రూ.12 లక్షలు, తోమాల పల్లి గ్రామానికి అంగన్‌వాడి భవనం రూ.12 లక్షలు,పెబ్బేరు మండలం మొత్తానికి రూ.68 లక్షలు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపు మండల కాంగ్రెస్ నాయకులు పత్రిక సమావేశం ద్వారా హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాల పల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు దయాకర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, సత్యానారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.రాజేష్, వేణు, లక్ష్మణ్, రామకృష్ణ యాదవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## సొంత నిధులతో పైప్ లైన్ పనులు

**మాజీ కౌన్సిలర్ ఉదాసీనత**

**ఆత్మకూర్ ,మే 18 ప్రభాతవార్త ;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆరో వార్డులో ప్రస్తుత వేసవికాలంలో నీటి ఎద్దడి నివారించాలంటే పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసినప్పటికీ చీరలు చేపట్టకపోవడంతో మాజీ వార్డు మెంబర్ మరియు తాజా మాజీ ఆరో వార్డు కౌన్సిలర్ గడ్డమీద శ్రీనివాసులు సొంత నిధులు ఎక్కించి పైప్లైన్ పనులను ఆదివారం ప్రారంభించారు. గడచిన 15 రోజులుగా బీసీ కాలనీలో నీటి ఎద్దడి నివారించాలంటూ అధికారులకు గానీ ప్రజా ప్రతినిధులకు గాని విజ్ఞప్తులు చేసినప్పటికీ చర్యలు చేపట్టకపోవడంతో ఎట్టకేలకు మాజీ కౌన్సిలర్ గడ్డమీద శ్రీనివాసులు 35వేల రూపాయలు వెచ్చించి కాలనీలో గల చేతి పంపు బోర్ల నుండి పలు వీధులకు పైప్లైన్ పనులు ముమ్మరంగా చేపట్టి కాలనీ మొత్తానికి నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం పట్ల బీసీ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు తాను పదవిలో ఉన్నా లేకున్నా ఆరో వార్డు ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకునేందుకు ముందుంటారని ఈ సందర్భంగా గడ్డమీద శ్రీనివాసులు ప్రభాతవార్తకు తెలిపారు.



పనులు నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు

## ఏఎస్సై సమ్మద్ పార్థివ దేహానికి నివాళులు

**మనోపాడ్ ఏఎస్సై అంజయ్య**

**గద్వాల, మే 18,ప్రభాత వార్త:** పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై సమ్మద్ గత నెల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అదేశాల మేరకు మనోపాడ్ ఏ .ఎస్సై అంజయ్య, తన సిబ్బంది తో కలిసి మనోపాడ్ మండల కేంద్రంలోనీ ఆయన స్వగృహం లో పార్థివ దేహానికి పూలమాల చేసి నివాళులు అర్పించి,ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఏ .ఎస్సై అంజయ్య మాట్లాడుతూ ఏ ఎస్సై సమ్మద్ మరణం పోలీస్ శాఖకు తీరని లోటని, శాఖలో 35 సంవత్సరాలుగా విశేష సేవలను అందించారని, ఆయన మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అన్నారు. అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/ రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఓదారుస్తూ వారికి అన్ని విధాలుగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు.



## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమ ఆహ్వానం

**మానవపాడు, మే 18 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామంలో ఈ నెల 23న వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఉంటుందని వాల్మీకి సోదరులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వాల్మీకి సంఘం జిల్లా నాయకులు పచ్చర్ల శ్రీనివాసులు తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ 21న ధ్వజారోహణము, యాగశాల ప్రవేశము అఖండ దీపారాధన, హోమ ప్రతిష్ట కళశారాధన, నవగ్రహ హోమము, శయ్యదివాసము 22న గురువారం యాగశాల ప్రవేశం, వాల్మీకి మహర్షి నామహోమము,విశ్వక్షేమ పూజ , 23న శుక్రవారం విగ్రహ పూజ అభిషేకములు వంటి పలు పూజా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ముస్తాబైన వాల్మీకి ఆలయం

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నారాయణపేట టౌన్, మే 18 ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలని చాలావరకు నివారించవచ్చని సూచించారు. వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.




వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## రైతులకు అండగా జిల్లా యంత్రాంగం : అదనపు కలెక్టర్

**గద్వాల,మే 18,ప్రభాతవార్త:** రైతులకు అండగా జిల్లా యంత్రాంగం క పని చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.జిల్లా యంత్రాంగం రైతులకు అండగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఆదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యాసంగి 2024 25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 59 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, గత రబీ సీజన్‌తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ 2,500 టైమ్స్ దిగుబడి పెరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, ధాన్యం సేకరణ, తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అకాల వర్షం వల్ల ధాన్యం తడిసినప్పటికిని రైతులు అధైర్య పడవద్దని, చివరి గింజ కొనేంత వరకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో డిప్యూటీ తహశీల్దార్లు, ఏ పీ ఎం లు అప్రమత్తంగా ఉన్నారని, కర్ణాటక సరిహద్దులలో గల కేటి దొడ్డి, మైలగడ్డ, నందిన్నె గ్రామాల వద్ద గల కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి ధాన్యం కుప్పను క్షుణ్ణంగా పరిశీలించిన పిదపనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కర్ణాటక సరిహద్దుల గుండా జిల్లాలో అక్రమంగా ధాన్యం ప్రవేశించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

## వాసవి క్లబ్‌ల అధ్యక్షులకు ఘన సన్మానం

**కల్వకుర్తి, మే 18 ప్రభాతవార్త:**వాసవి క్లబ్‌ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించడంతో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కలిమిచర్ల రమేష్, కలిమిచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్‌లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.



పూర్వ అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకున్న తహసీల్దార్

**చిన్నచింతకుంట, మే 18 ప్రభాతవార్త:** మండలంలో చీకటి పడితే చాలు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు శనివారం తెల్లవారుజామున సీతారాంపేట్ సమీపంలోని మన్నెవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న డాక్టర్లను తహసిల్దార్ ఎల్లన్న తన బృందంతో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇలియాజ్‌కు చెందిన ట్రాక్టర్ నెం.(టిఎస్ 06 యు డి7289), ఆంజనేయులుకు చెందిన ట్రాక్టర్ నెం.(టీఎస్06 యు సి5970)లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తహసిల్దార్ తెలిపారు మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**కల్వకుర్తి,మే18 ప్రభాతవార్త:**వంగూరు మండలం నర్సంపల్లి గ్రా మానికి చెందిన పార్వతమ్మ పురుగుల మందు సేవించి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం పార్వతమ్మ పురుగుల మందు తాగిందని గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షలు నిర్వహించిగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. 108 సిబ్బంది పైలెట్ శ్రీశైలం ఈఎంటి మోనిక కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మృతి చెందిన పార్వతమ్మ

## హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన పెబ్బేరు క్రీడాకారులు



హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన పెబ్బేరు విద్యార్థులు

**పెబ్బేరు, మే 18 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని డిఎస్‌ఏ స్టేడియం గ్రౌండ్లో సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నల్లగొండ జిల్లాలోని మంగళపల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలానికి చెందిన క్రీడాకారులు ముగ్గురు ఎంపికయ్యారు. పి సుప్రియ,డీ.లోకేష్, హరి ఎంపికయ్యారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రటరీ శంకర్ నాయక్,వనపర్తి జిల్లా హ్యాండ్‌బాల్ కోచ్ ఉమా శంకర్ తెలియజేశారు.

## 10కె రన్ విజయవంతం




10కె రన్‌లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

**మక్తల్, మే 18 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో ఆదివారం ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10కె రన్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గత నెల రోజులుగా కోచ్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పట్టణంలోని సంగంబండ రోడ్డులో 10కె రన్‌లో పాల్గొన్నారు. మక్తల్ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణ అందించడం జరుగుతుందని కోచ్ జగదీష్ కుమార్ తెలిపారు.

## మిత్రునికి సన్మానం

**బిజినేపల్లి, మే 18 ప్రభాతవార్త:** భార్య ముగ్గురు పిల్లల బాధ్యత నెరవేరుస్తూ ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీయర్ ఉద్యోగం సాదించిన మల్లేష్‌ను బాల్యమిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమతో పాటు 2003,04 పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితుడు మల్లేష్ పేదరికంలో ఉన్న కష్టపడి చదివి ఇంజనీయర్‌గా ఉద్యోగం సాధించడంతో ఆదివారం చదువుకున్న పాఠశాల ఆవరణలోనే ఆనాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఇరిగేషన్ శాఖలో ఉద్యోగంతో పాటు ఢిల్లీలోని శివనాడర్ విశ్వ విద్యాలయంలో పరిశోధన ఫెలోషిప్ ఎంపికయ్యాడని స్నేహితులు తెలిపారు.



మల్లేష్‌ను సన్మానిస్తున్న మిత్రులు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**మక్తల్, మే 18 ప్రభాతవార్త:** ఈనెల 17న మక్తల్ పట్టణంలోని రాయచూరు రోడ్డులో బైకు, లారీ ఢీకొన్న ఘటనలో దుర్మరణం పాలైన కావలి జానకమ్మ కుటుంబాన్ని ఆదివారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మక్తల్ ఏరియా ఆసుపత్రిలో జానకమ్మ మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, మాజీ ఎంపిటిసి ఆశిరెడ్డి, జుట్ల చిన్న హనుమంతు, జుట్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్ పర్సన్ రజినీ సాయిచంద్



**భూత్పూర్,మే 18,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కప్పెట గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్త చిన్న వెంకటయ్య కుమారుడు బాలకృష్ణ-కృష్ణవేణిల వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ఉద్యమ గాయకుడు స్వర్గీయ సాయిచంద్ సతీమణి రజినీ సాయిచంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్‌తో పాటు నాయకులు నర్సింహ,వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**నారాయణపేట టౌన్, మే 18 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం క్యాతన్‌పల్లి గ్రామం విజన్ ఆంధ్ర రిపోర్టర్ హనుమంతు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మరణించిన విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె. రాజ్ కుమార్‌రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. పరామర్శించిన వారిలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో బాటు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్,మే 18,ప్రభాతవార్త :** మండలం తాటికొండ నెహ్రూ నగర్‌లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్త అన్నెలి తిరుపతయ్యకూతురు వివాహానికి మాజీఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి హాజరై నూతనదంపతులకు ఆశీస్సులందజేసి శభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబ పోషణ కోసం వెళ్లిన వ్యక్తి మృతి

**ఉట్కూరు, మే 18 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఎం.శంకరప్ప అనే వ్యక్తి రోజువారి కూలి చేస్తూ వ్యవసాయ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు అదే గ్రామంలో ఒక పాత ఇల్లును కూల్చేందుకు కూలి పని నిమిత్తం వెళ్ళాడు అయితే పనిచేస్తుండగా గోడ కూల్చే సమయంలో పక్కలో ఉన్న పెద్దగోడ శంకరప్పపై పడి పక్కన ఉన్న బాత్రూం గోడకు తల తగిలి పగలడంతో శంకరప్ప అక్కడికక్కడే మృతి చెందాడని భార్య ఎం.లక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై కృష్ణంరాజు మాట్లాడుతూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు. అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## విద్యార్థిని, విద్యార్థులకు సన్మానం

**అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు**



విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, మే 18 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం అంబేద్కర్‌నగర్ ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె.రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో డా. జిల్లెల ఆదిత్యరెడ్డి

**పెబ్బేరు, మే 18 ప్రభాతవార్త :** పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచిరావుపల్లి గ్రామానికి చెందిన కాశిరెడ్డి శశిధర్ రెడ్డి తమ్ముడి కుమార్తె మానస ప్రశాంత్ రెడ్డి దంపతుల వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డా. జిల్లెల ఆదిత్య రెడ్డి, వనపర్తి నియోజవర్గ యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు,రాజు నాయక్, పాతపల్లి చంద్రశేఖర్, ఆనంద్ సాగర్, కురుమయ్య,ఎల్లస్వామి నాయుడు, నవీన్‌గౌడ్, శ్రీకాంత్, ఎం.డి.ఆరిఫ్, భరత్ కూమర్‌గౌడ్, జక్కుల సురేష్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల ఔదార్యం

**ఫిరోజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం**



ఆర్థిక సహాయం అందజేస్తున్న తోటి ఆటో డ్రైవర్లు

**గద్వాల, మే,18, ప్రభాతవార్త:** ఆనారోగ్యంతో అకాల మరణం చెందిన ఆటో డ్రైవర్ ఫిరోజ్ కుటుంబానికి తోటి ఆటో డ్రైవర్లు ఆర్థిక సహాయం అందించి వారి ఔదర్యాన్ని చాటుకున్నారు. గద్వాల పట్టణంలో గత వారం క్రిందట చిత్తారి వీధికి చెందిన ఆటో డ్రైవర్ ఫిరోజ్ అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబానికి తోటి ఆటో డ్రైవర్లు అందరూ కూడా వారికి తోచినంత డబ్బును జమచేసి ఫిరోజ్ కుటుంబానికి అందజేశారు. తోటి ఆటో డ్రైవర్ కుటుంబ కష్టాలను గుర్తించి ఆర్థిక సహాయం చేసినందుకు ఆ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆటో డ్రైవర్ల ఐక్యతకు సంఘీభావం తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ మంత్రులు ,చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యే

**భూత్పూర్,మే 18,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎల్‌వీసీ బాబు కూతురు లావణ్య వివాహం అక్షయ్‌తో ఆదివారం కొంగరకలాన్‌లోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి మాజీ మంత్రులు వి శ్రీనివాస్‌గౌడ్,పి చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,జిల్లా మత్స్యసహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిపి నరేష్‌గౌడ్,ఇతర బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,టి మురళిధర్‌గౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మూషసాయిలు,మూషబాలస్వామి, రాజశేఖర్‌రెడ్డి,బోల వెంకట్రాములు,రమేష్‌చందర్,వెంకటేష్, అజ్జు, జకీర్,నర్సింహ,సత్తూర్ అశోక్‌గౌడ్,నర్సింహ,సత్తూర్ సదానంద్‌గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు మహబూబ్‌నగర్‌లో సింధూర్ ర్యాలీ

**విజయవంతం చేయాలని ఎంపీ డీకే అరుణ పిలుపు**

**మహబూబ్‌నగర్, మే 18 ప్రభాతవార్త:** భారత మహిళల బొట్టును తుడిచిన పాకిస్తాన్ ఉగ్రవాదులను తుద ముట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన భారతదేశ మహిళా కమాండర్లు అయినటువంటి సోఫియా ఖురేషి, వ్యోక్మ సింగ్ సైనిక సోదరులకు అభినందన సింధూర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గం.లకు పాలమూరు పట్టణంలో ఓల్డ్ లైబ్రరీ నుండి గడియారం చౌరస్తా వరకు ఉంటుందన్నారు. కావున మహిళలందరూ పెద్ద ఎత్తున కుల,మతాలకు ,పార్టీలకు అతీతంగా విచ్చేసి ఈ సింధూర్ ర్యాలీని విజయంవంతం చేయాల్సిందిగా ఎంపీ కోరారు.

# 22 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**మహబూబ్‌నగర్ జిల్లాలో 19 పరీక్ష కేంద్రాల ఏర్పాటు**

**హాజరు కానున్న 9069 మంది విద్యార్థులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 18, ప్రభాతవార్త:** ఈ నెల 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ నెల 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు, ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ,మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు.

**ఇదీ పరీక్షల షెడ్యూల్**

22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ 1 ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ 2, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ 2, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు.

**19 కేంద్రాలు.. 9069మంది విద్యార్థులు**

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం 5787 మంది,రెండవ సంవత్సరం 3282 మంది మొత్తం 9069 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాలలో పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా టిజిఎస్, పిడిసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ సేవలు,అవసరమైన మందులు అందించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద నర్స్, ఏఎన్ఎం,ఆశా వర్కర్ లను నియమించి, ఓ.అర్.ఎస్.పాకెట్ లు అందు బాటులో ఉంచాలని, స్టాండ్ బై అంబులెన్స్ ఏర్పాటు చేయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్యం,త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ,,జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని మహబూబ్నగర్ అర్బన్ నవాబుపేట, కోయిల్ కొండ ,దేవరకద్ర అడ్డాకల్ మహమ్మాదాబాద్, జడ్చర్ల, తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు అర్.టి.సి.అధికారులు బస్‌లు ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగం సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ప్రశ్న పత్రాలు రవాణా చేయుటకు, స్టోరేజి పాయింట్ వద్ద పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహించనున్నారు.

# బైకు అదుపుతప్పి యువకుడు మృతి..

**వెల్దండ, మే 18 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడి కొట్ర గ్రామానికి చెందిన బూత్కూరి రమేష్ (30) అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కొట్ర గ్రామానికి చెందిన బూత్కూరి రమేష్ శనివారం సాయంత్రం వ్యక్తిగత పని నిమిత్తం మండల పరిధిలోని అజీలాపూర్ గ్రామానికి వెళ్లి అర్ధరాత్రి సమయంలో కొట్ర గ్రామానికి తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో బైరాపూర్ గ్రామం మీదుగా వస్తుండగా మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి చెట్ల పోదల్లోకి దూసుకెళ్లింది. చెట్ల పొదాల్లో ఉన్న బండరాయికి రమేష్ తగలడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం అటుగా వెళ్లిన బైరాపూర్ గ్రామం వ్యవసాయదారులు విగతజీవిగా పడి ఉన్న రమేష్‌ను చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మొబైల్ ఫోన్ ఆధారంగా కొట్ర గ్రామానికి చెందిన రమేష్‌గా గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. మృతుడు రమేష్‌కు భార్య లక్ష్మిదేవీతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.



రమేష్ (ఫైల్)

# నూతన మార్కెట్ వ్యవసాయ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

**ఉట్కూరు, మే 18 ప్రభాతవార్త :** ఉట్కూరు మండలం పరిధిలోని అమీన్ పూర్, ఓబ్లపూర్, పగిడిమారి, వల్లంపల్లి, లక్ష్మిపల్లి, నిడుగుర్తి గ్రామాలలో ఎస్‌కెఎం రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని ఎంఎస్‌పి గ్యారెంటీ చట్టం చేయాలని ఎస్‌కేయం పిలుపు మేరకు ఎఐయుకెఎస్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఎఐపికెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ఓబులాపూర్‌లో రైతులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైతుల ఆందోళనలో భాగంగా గ్రామాల్లో కరపత్రాలు గ్రూప్ మీటింగ్, నిర్వహిస్తూ మే 20న మండల కేంద్రాలలో రైతుల నిరసన కార్యక్రమం చేపట్టనున్నారని తెలిపారు. కార్మిక సార్వత్రిక సమ్మె జూలై 9న దేశవ్తంగా జరగనుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు హనుమంతు,అంజప్ప, హనుమంతు,నిడుగుర్తి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# నిరుపేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

**మంత్రి తనయుడు జూపల్లి అరుణ్**

**చిన్నంబావి, మే 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరుపేదల పాలిట ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని, అనారోగ్యం బారిన పడిన నిరుపేదలకు తక్షణమే సహాయ సహకారాలు అందిస్తూ పేదల మన్ననలు పొందుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో తాంబల సరిత అనారోగ్యంతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయం కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అందుకు సంబంధించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా రూ.3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును జూపల్లి అరుణ్ వెల్లగొండ గ్రామంలో బాధిత కుటుంబానికి ఇంటి దగ్గరకు వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ నాయకుడు సుధాకర్ నాయుడు తల్లిదండ్రులు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని జూపల్లి అరుణ్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జంగ బిచుపల్లి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న, నాగరాజు, మహాదేవ్ గౌడ్, జానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



చెక్కును అందజేస్తున్న మంత్రి తనయుడు జూపల్లి అరుణ్

# పాతనాయకులకు కొత్త భాద్యతలా.....?

- పార్టీ నాయకత్వం ఎప్పటికీ అగ్రకులాలకేనా...?
- బీసీలకు దక్కని ద్రాక్షేణా...
- బహిర్గతమవుతున్న వర్గ విభేదాలు..
- మండల కాంగ్రెస్‌లో నాయకత్వ లేమి....

**వంగూరు, మే 18 ప్రభాతవార్త:** వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పండిత్‌రావు రాజీనామా చేయడంతో కొత్త అధ్యక్షుడి ఎన్నిక నియోజకవర్గంలో చర్చనీయాశంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో మండల పార్టీ నాయకుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లేని గత 10 సంవత్సరాల నుండి అహర్నిశలు పనిచేసిన వారు అధికారం రావడంతో పార్టీను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడంతో పండిత్‌రావు మనస్థాపానికి గురై విలేకరుల సమావేశం నిర్వహించి తన పదవికి రాజీనామా చేసిన విషయం విధితమే. సీనియర్ నాయకులు బుజ్జగింపును చేయకుండా కొంతమంది నాయకులతో మిగతా పదవులకు కూడా రాజీనామా చేయాలని విలేకరుల సమావేశం పెట్టి డిమాండ్ చేశారు. మండల పార్టీలో గత కొంతకాలంగా అంతర్గతంగా ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. డీసీసీ అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యే నియోజకవర్గం ముఖ్యమంత్రి సొంత మండలం కావడంతో పార్టీలో జరుగుతున్న పరిణామాలపై వర్గ విభేదాల గురించి అచ్చంపేట నియోజకవర్గంతో పాటు జిల్లా పార్టీలో చర్చ ఆసక్తికరంగా మారింది. ఈ రాజీనామా పరిణామాలు ఇంటెలిజెంట్ వర్గాలతో ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం చేరిందని విశ్వాసనీయ సమాచారం. ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి వంగూరు మండలంలో ఉండడం వలన మండలంలోని అన్ని పార్టీల నాయకులు ముఖ్యమంత్రితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యే వంశీకృష్ణకు వెన్నుదండగా వున్నా నాయకులు చాలా తక్కువే ఉన్నారు. మిగతా కాంగ్రెస్ నాయకులు పార్టీకి అంటి ముట్టన్నట్లుగా ఉండి అధికారం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వెంట చురుకుగా ఉన్నారు. గత 30 సంవత్సరాల నుండి పార్టీ అధికారం ఉన్న లేకపోయినా పార్టీకి ఓటింగ్ శాంతం వెనుక బడే ఉంది. కానీ మిగతా ఎన్నికల్లో పార్టీ సమిష్టిగా పనిచేయడంతో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వైఖరి నచ్చకపోవడంతో ఆ పార్టీ నాయకులు పరోక్షంగా సహకరించడంతో వంగూరు మండలంలో 6వేల మెజార్టీ వచ్చింది. ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ, టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉండడంతో ఈ మండలంలో కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. అధికారం రావడం, ఈ మండల వాసి ముఖ్యమంత్రి కావడం వ్యక్తిగత పనుల కోసం నేరుగా ముఖ్యమంత్రిని కలిసి వస్తున్నారు. ఈ పరిచయం ఎమ్మెల్యే అనుచరులకు కొందరికి నచ్చక పార్టీలో విభేదాలు ప్రారంభమయ్యాయి. అభివృద్ధి పనుల విషయంలో పార్టీలకతీతంగా పనిచేయాల్సిన ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి సొంత గ్రామంలో టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో కలిసిన వారు కొండారెడ్డిపల్లిలో అందరూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారు. మండలంలో పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే వర్గం, ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులుగా అంతర్గతంగా చీలిపోయి ఉన్నారు. కొందరి నాయకులకు సంబంధించిన పనులు చేయకపోవడంతో అధికారులపై నాయకులు ఒత్తిడిని పెంచి పనిచేస్తున్నారు. ఆ నాయకులకు నచ్చని అధికారులను బదిలీ చేయాలని ఒత్తిడి చేసి పంతం నెగ్గించుకుంటున్నారు. కొన్ని సందర్భాలలో ఎమ్మెల్యే బదిలీ చేయించిన అధికారులను సైతం మళ్ళీ తిరిగి అదే స్థానంలో ఉంచుతున్న వైనం చోటు చేసుకుంది. గత కొంతకాలంగా పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రాజీనామాతో విలేకరుల సమావేశంలో బహిర్గతమయ్యాయి. అధికారం రాకముందు అంటి ముట్టనట్టుగా ఉన్న కొంతమంది మండల నాయకులు ఎమ్మెల్యే వైఖరే కారణమని మండల పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అందరిని సమన్వయం చేయడం వల్ల ఎమ్మెల్యే పార్టీని అంటిపెట్టుకొని పనిచేసిన నాయకుల ముందు దురుసుగా మాట్లాడటం కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యమంత్రి సొంత మండలంలో పార్టీలకు అతీతంగా అన్ని రంగాలలో మండల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అవసరమనుకుంటే అఖిలపక్ష నాయకులతో చర్చించి అభివృద్ధి ప్రణాళికను తయారుచేసి ఎమ్మెల్యే మండల అభివృద్ధికి పాటుపడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. కానీ పార్టీలోని వర్గ విభేదాలతో అధిపత్య పోరుతో నాయకులు తలోదారిగా విడిపోతున్నారు. వంగూరు మండల అధ్యక్షుల పదవిలో ఎమ్మెల్యే అనుగ్రహం ఎవరికీ వరిస్తుందో అని మండల వాసులు ఎదరు చూస్తున్నారు. గతంలో మండల అధ్యక్షులుగా కొనసాగిన వారితో పార్టీ ఎంత నష్టపోయిందో తెలుసుకొని ఈ దఫా బీసీ వర్గానికి అధ్యక్ష పదవి అందించాలని పలువురు మండల కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

# గిరిజనుల కల నెరవేరుతోంది..

మొదటి పేజీ తరువాయి భాగం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గిరిజనుల ఆదాయాన్ని పెంచే కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం మొదలుపెట్టనుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి గిరిజన సోదరులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సూచించారు. ఈ పథకాన్ని మా పాలమూరు జిల్లాలో ప్రారంభిస్తున్నందున మహబూబ్ నగర్ జిల్లా గిరిజన సోదరుల తరఫున గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంతో గొప్ప ఆశయంతో ప్రారంభించనున్న ఈ పథకాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా గిరిజన సోదరులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని బ్రతికే గిరిజన సోదరులు సోమవారం జరిగే ముఖ్యమంత్రి సభకు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. దాదాపు 40 వేల మంది గిరిజనుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాట్లాడుతూ..ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, గిరిజనుల సంక్షేమం కోసం 12,600 కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదులుగా ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభం కానున్నదని తెలిపారు. గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనుల పోడు భూముల్లో అధునాతనమైన యాంత్రిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసే విధంగా గిరిజనులను సమగ్ర అభివృద్ధి వైపు పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని ప్రవేశపెట్టనుందని, తెలిపారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ... నల్లమల్ల అటవీ ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మా నియోజకవర్గ ప్రజల మధ్యలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ గిరిజనులందరూ ఆనందోత్సవాలను వ్యక్తం చేశారని తెలిపారు. నల్లమల్ల గిరిజన ప్రజల చిరకాల స్వప్నం ముఖ్యమంత్రి సాకారం చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో కాలం నుండి పెండింగ్లో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడం చాలా ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు.

# వైభవంగా శిఖర కలశ ప్రతిష్ట

**జడ్చర్ల, మే 18 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి (డాక్) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ గోపుర శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పుణ్యాహవాచనం, గణపతి పూజ, గౌరీ, వాస్తు, నవగ్రహ, కలశ స్థాపన, స్థాపిత దేవతా హోమాలు, శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేక ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కలశ ప్రతిష్టకు హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి హాజరయ్యారు. దేవాలయ మర్యాదలతో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శిఖర, కలశ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు బుక్క మహేష్, చైతన్య చౌహాన్, జ్యోతి రెడ్డి, కుమ్మరి రాజు, సతీష్, దేవా, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు రామ్మోహన్, పిట్టల మురళీ, రఘుపతి రెడ్డి, కోనేటి నరసింహులు, కృష్ణారెడ్డి, కరాటే శ్రీను, శ్రీకాంత్, శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, గుండు చంద్రమౌళి, జగదీష్ చారి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుండు చంద్రశేఖర్, గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమి, మిద్దె నాగరాజు చంద్రకళ, గోనెల నరేష్ రాఘవేణి దంపతులతోపాటు పండ్ల దేవరాజు, గుండు శ్రీశైలం, బుక్క శివ కుమార్, బుక్క రమేష్, చిక్క శేఖర్, జయ శ్రీ వాత్సవ్, భవిత్ రాజ్, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కలశ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, నాయకులు

# పాకిస్థాన్ ఉగ్రవాదుల్లారా.. ఖబర్ధార్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఖాబార్ధార్ అంటూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మాస్ వార్నింగ్ ఇచ్చారు. కాశ్మీర్ పెహల్గాంలో జరిగిన ఉగ్రవాద ఘటన తలుచుకుంటే రక్తం ఉడికిందని పేర్కొన్నారు. మన అక్క చెల్లెల్లు, అమ్మల నుదుటి బొట్టు తుడిచేసిన ఉగ్రవాదులను ఎప్పుడెప్పుడు పగ తీర్చుకోవాలా అనుకున్నాను. మోదీ ఆధ్వర్యంలో దేశ సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజల్లో చెప్పుకోలేని సంతోషాలు నింపిందన్నారు. తెల్లారేసరికి ఉగ్రవాద స్థావరాలను కుప్పకూల్చిన సత్తా మన సైనికులదనీ సగౌరవంగా తెలిపారు. ఏ ఆయుధం లేని అమాయకులను చంపడం కాదు, మీకు దమ్ముంటే.. మన సైనికులతో పోరాడాలన్నారు. భారత సైనికులతో నేరుగా పోరాడే సత్తా పాకిస్థాన్‌కు లేదన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో మన సైనికుల దెబ్బతో పాకిస్థాన్ గజ గజా వణికిపోయిందన్నారు. ప్రతీకారంగా ఎయిర్‌బేస్ ధ్వంసం చేసినామని పాకిస్థాన్ అబద్దాలు చెప్పే ప్రయత్నం చేసిందని, ఆ మరుసటి రోజు మన ప్రధాని ఎయిర్‌బేస్‌ను సందర్శించి పాకిస్థాన్ వి అబద్దాలు అని నిరూపించారని తెలిపారు. మనమేమీ పాకుస్థాన్‌లోని సామాన్యులను చంపలేదన్నారు. అనునిత్యం మన దేశ రక్షణ కోసం బోర్డర్‌లో పోరాడుతున్న సైనికులందరికి సలాం అంటూ సెల్యూట్ చేశారు. భారత దేశంలో ఉగ్రవాదుల అంతుచూసే వరకు ఊరుకోమని మరోసారి స్పష్టం చేశారు. భారత్ వైపు చూస్తే ఎవ్వరికైనా పాకిస్తాన్ గతే పడుతుందని తనదైన శైలిలో హెచ్చరించారు. పాకిస్థాన్‌తో చర్చలు జరపాల్సి వస్తే పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనే జరుగుతాయని, మిగతా అంశాల్లో చర్చలు చేయాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. ఈ విషయాన్నీ మన ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టత ఇచ్చారని చెప్పారు. మన కోసం, దేశ రక్షణ కిసాన్ నిద్రహారాలు లేకుండా పని చేస్తున్న సైనికులకు మనం అంతా సలాం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా ప్రశాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గ నాయకురాలు బాలా త్రిపుర సుందరి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌర గిరి.. జలసిరి

మొదటి పేజీ తరువాయి భాగం..

యంత్రాంగం తెలిపింది.

నేడు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పథకాన్ని ప్రారంభించనున్నారు.

**ఎంపిక ఇలా..**

ఈనెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాల్సి ఉన్నది.

- జూన్ 10వరకు క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన, భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు రూపొందించాలి.
- జిల్లాస్థాయిలో ఈ నెల 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు పిలుస్తారు. అనంతరం ఖరారు చేస్తారు.

**కేటాయింపులు ఇలా..**

నెలరోజులపాటు రైతుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం జూన్25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగిస్తారు. జూన్ 26నుంచి 2026 మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపుసెట్లను అధికారులు ఏర్పాటు చేస్తారు. తర్వాత ఉద్యాన పంటల అభివృద్ధి పనులు చేస్తారు. వాటి యూనిట్ల వినియోగపత్రాలను ప్రభుత్వానికి సమర్పిస్తారు.



సీఎం సభ స్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

అటవీహక్కుల చట్టం-2006 కింద 6.69 లక్షల ఎకరాలపై 2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు పోడుపట్టాలు మంజూరయ్యాయి. 2.10 లక్షల మంది రైతుల 6 లక్షల ఎకరాల భూములకు విద్యుత్తు సదుపాయం లేదు. వీటికి పూర్తి రాయితీతో సోలార్ పంపుసెట్లు ఏర్పాటుచేసి,నీరందిస్తారు. రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్‌గా పరిగణిస్తారు. అంతకు తక్కువ భూమి ఉంటే పక్కనే ఉండే 25 మంది రైతులతో బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేసి నీటి వసతి కల్పిస్తారు. ఇది సాధ్యం కాకుంటే ఓపెన్‌వెల్ గ్రూప్ ఏర్పాటు చేస్తారు. జిల్లాస్థాయిలో పథకం అమలు, కొనుగోళ్ల కమిటీకి కలెక్టర్ ఛైర్మన్‌గా ఉండనున్నారు.

# పిడుగుపాటుకు కాడెద్దు మృతి

**ధన్వాడ, మే 18 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని మంత్రోనిపల్లి గ్రామంలో సాయంత్రం వ్యవసాయ పొలంలో గడెం కొట్టి పొలం దగ్గర కాడెద్దులను కట్టేసి వర్షంలో సంజ మోల ఆంజనేయులు అనే రైతు ఇంటికి వచ్చాడు 6:40 నిమిషాలకు వర్షం కురిసి పిడుగు పడి ఒక ఎత్తు మృతి చెందింది. తాను ఇష్టంతో పెంచుకున్న ఎద్దులలో ఒకటి చనిపోవడంతో రైతు బోరున విలపించాడు. ప్రభుత్వం నుంచి ఏమైనా ఆర్థికంగా సాయం చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాడెద్దు విలువ రూ.75 వేల ఉంటుందని తోటి రైతులు అంటున్నారు.



# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



విద్యుత్ షాక్ తో మృతి చెందిన పెద్ద గొల్ల చంద్రన్న

**చిన్న చింతకుంట, మే 18 ప్రభాతవార్త :** అకాల వర్షాలు ఈదురుగాలకు విద్యుత్ వైరు తెగి వ్యక్తి మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పెద్ద గొల్ల చంద్రన్న (56) ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో తన ఇంటి ముందు ఉన్న కట్టెలను ఇంట్లో వేసేందుకు బయటకు వచ్చి కట్టెలు తీస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ వైరు తెగి పెద్ద గొల్ల చంద్రన్నపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దుర్ఘటనపై స్థానిక ఏఎస్ఐ వెంకటస్వామి ఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు .శవాన్ని పోస్టుమార్టంకై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అసెంబ్లీ తీర్మానాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలి

**బీసీ రిజర్వేషన్ జేఏసీ నాయకులు డా. అజయ్ కుమార్ యాదవ్**



నిరాహార దీక్షలో బీసీ నాయకులు

**కొల్లాపూర్, మే 18 ప్రభాతవార్త :** దేశంలో 56 బీసీ జనాభాకు జనాభా అనుగుణంగా రిజర్వేషన్లను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించి పంపిన 42 శాతం రిజర్వేషన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని దీంతో బీసీలకు విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు రాష్ట్ర 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి జేఏసీ నాయకులు డా. అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ మండల కమిషన్ సిఫారసులను తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ బిడ్డకు ఉందని అందులో భాగంగా నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పగిడాల శ్రీనివాస్, శివార్చక విజయ్ కుమార్, ప్రొఫెసర్ మల్లికార్జున్, వాకిటి ఆంజనేయులు, సుబ్బయ్య తాలూకా నాయకులు సాయిలు యాదవ్, టీచర్ కృష్ణయ్య, రామస్వామి, కాశన్న యాదవ్, ఆనంద్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

